ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 20.05.2024 సమయం : 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ మధ్యాహ్నం రాష్ట్ర కేబినెట్ సమావేశం జరుగుతుంది.
2. లోక్ సభ ఎన్నికల ఐదవ విడత పోలింగ్ ఈరోజు జరుగుతోంది ఆరు రాష్ట్రాలు రెండు కేంద్ర పాలిత ప్రాంతాల పరిధిలోని 49 నియోజకవర్గాల్లో ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ లో పాల్గొంటున్నారు.
3. వరంగల్ -ఖమ్మం -నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉపఎన్నికలకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా సాగిస్తున్నాయి
4. తెలంగాణ ఈసెట్ ఫలితాలు కొద్దిసేపటిక్రితం విడుదలయ్యాయి.

Telangana Cabinet

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో రాష్ట్ర మంత్రి మండలి సమావేశం జరుగుతుంది. అత్యవసర అంశాలపైనే చర్చించాలన్న షరతు విధిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం మంత్రిమండలి సమావేశానికి అనుమతి ఇచ్చిన కొద్ది గంటల్లో నేటి సమావేశం నిర్వహణకు నిర్ణయించారు. మంత్రి మండలి సమావేశం నిన్న జరగాల్సి ఉండగా ఎన్నికల సంఘం అనుమతి రాలేదు. నేటి సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కు రాష్ట్ర విభజన సందర్భంగా కేటాయించిన భవనాలు, ఇతర అంతర్రాష్ట్ర అపరిష్కృతాంశాలపై చర్చ జరగవచ్చు. కాళేశ్వరం ప్రాజెక్టు, కొత్త విద్యా సంవత్సరం,ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక, రైతు రుణమాఫీ. ఈ సమావేశానికి అనుమతిస్తూ ఎన్నికల సంఘం సంయుక్త కార్యదర్శి అవినాష్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమార్ కి నిన్న లేఖ పంపారు. జున్ 4వ తేదీ లోగా అమలుపరచవలసిన ముఖ్యమైన అత్యవసర అంశాల్లో మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలని ఆ లేఖలో షరతు విధించారు. ఇటీవల రాష్ట్రంలో పలుచోట్ల కురిసిన అకాలవర్షాలక వాటిల్లిన పంట నష్టం  ధాన్యం కొనుగోళ్ళు వానాకాలం విత్తనాలు – ఎరువులు సరఫరా వంటి పలు అత్యవసర అంశాలను మంత్రి వర్గం నేటి సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.

NSD

5TH PHAZE ELECTION

లోక్సభ ఎన్నికల ఐదో విడత పోలింగ్ ఈరోజు జరుగుతున్నది. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల పరిధిలోని 49 నియోజకవర్గాల్లో ఈరోజు ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. ఉత్తరప్రదేశ్లో 14 నియోజకవర్గాల్లో, మహారాష్ట్రలో 13 స్థానాల్లో,

పశ్చిమ బెంగాల్లో ఏడు స్థానాల్లో, ఒడిశా, బీహార్ రాష్ట్రాల్లో ఐదేసి నియోజకవర్గాల్లో, జార్ఖండ్లో మూడు నియోజకవర్గాల్లో, కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్ము కాశ్మీర్, లద్దాఖ్లలో ఒక్కొక్క స్థానంలోనూ పోలింగ్ కొనసాగుతున్నది. ఒడిశాలో 35 శాసనసభ నియోజకవర్గాల్లో రెండో దశ పోలింగ్ కూడా ఈరోజే జరుగుతున్నది. ఉదయం ఏడు గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు సాగుతుంది. 12 గంటల వరకు అందిన సమాచారాన్ని అనుసరించి పశ్చిమబెంగాల్ లో 33 శాతం, ఉత్తర ప్రదేశ్ లో 28, జార్ఖండ్ 26, లద్దాక్ 28, జమ్మూ కాశ్మీర్, ఒడిషా, బీహార్ లలో 21 శాతం, మహారాష్ట్రలో సుమారు 16 శాతం ఓట్లు పోలయ్యాయి.. అయిదో దశ పోలింగ్లో 695 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ముఖ్యంగా బిజెపి నాయకులు, కేంద్ర మంత్రులు రాజ్నాథ్ సింగ్, పియూష్ గోయల్, స్మృతి ఇరానీ, కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, కె.ఎల్ శర్మ, నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ఉమర్ అబ్దుల్లా, రామ్ విలాస్ పాశ్వాన్ పార్టీకి చెందిన చిరాగ్ పాశ్వాన్ పోటీలో ఉన్నారు.

ఎమ్మెల్సీ ఉప ఎన్నిక....

వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంబంధించి పార్టీ ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఈ రోజు ఇల్లెందు, కొత్తగూడెంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారక రామారావు పర్యటించి తమ పార్టీ అభ్యర్థి తరఫున ప్రచారం లో భాగంగా పట్టభద్రులతో సమావేశం కానున్నారు. ఇదిలా ఉండగా, కోదాడలో బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిన్న రాత్రి, జరిగింది. ఈ సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే

మాజీ  మంత్రి జగదీశ్వర్ రెడ్డి, నాగర్ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్సీ బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగు రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు పోరాటం  వల్లే కృష్ణా ప్రాజెక్టులు కేఆర్ఎంబి  చేతికి పోకుండా ఆగాయని అన్నారు.

-, Suryapet/PTC/& Bhadradri kothagudem

కాంగ్రెస్

వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న తన ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి తో కలిసి ఈరోజు జనగామ లోని బతుకమ్మ కుంటలో ఆయన వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో మాట్లాడారు. లోక్ సభ సభ్యుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి స్వార్థం వల్లే ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు వచ్చాయని ఆయన ఆరోపించారు. ప్రజా సమస్యలపై తమ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు పూర్తి స్థాయిలో అవగాహన ఉందని అన్నారు.

పి.టి.సి

స్వయం ఉపాధి - ఆర్థిక చేయూత With sound byte

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే పేద విద్యార్థినీ ,విద్యార్థులకు ఉచితంగా అందించే ఏకరూప దుస్తుల తయారీని, వనపర్తిజిల్లాలో గ్రామీణ స్వయం సహాయక మహిళా సంఘాలకు జిల్లా అధికారులు అప్పగించారు. దీనితో, ఏకరూప దుస్తుల తయారీకి మహిళలకు అధికారులు రెండు రోజు ల శిక్షణ ఏర్పాటు చేశారు. తొలివిడత లో వనపర్తి జిల్లా పరిధిలోని 429 ప్రభుత్వ పాఠశాలలలోని మొత్తం 32వేలా633 మంది బాల బాలికలకు ఏకరూప దుస్తుల తయారీ చేపడుతున్నారు దుస్తుల తయారీ పై వనపర్తి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అరుణమ్మ ఆకాశవాణి తో మాట్లాడుతూ...

------ వనపర్తి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అరుణమ్మ-----

--------(సౌండ్ బైట్ )-----

--పిటిసి, వనపర్తి

జనగామ- తడిసిన ధాన్యం:

ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని, పాలకుర్తి లోక్ సభ సభ్యురాలు

మామిడాల యశస్విని రెడ్డి రైతులకు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు సూచించారు. తడిసిన ధాన్యాన్ని, నాణ్యతా లోపం పేరుతో రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

--పిటిసి, జనగామ

సిద్ధిపేట-నకిలీ విత్తనాలు

నకిలీ విత్తనాలు అమ్మే వారిపై పిడి యాక్ట్ అమలు చేస్తామని సిద్దిపేట పట్టణ పోలీస్ కమిషనర్ బి.అనూరాధ హెచ్చరించారు. నకిలీ విత్తనాలు అమ్మేవారిని పట్టుకునేందుకు నిఘా ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో టాస్క్ ఫోర్స్ బ్రుందాలను ఏర్పాటు చేసి నకిలీ విత్తనాల అమ్మకాలు జరగకుండా చూస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థల నుంచి నాణ్యమైన విత్తనాలు వినియోగించేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నట్టు ఆమె తెలిపారు.

--పిటిసి, సిద్ధిపేట

TS ECET

పాలిటెక్నిక్ డిప్లొమా, బిఎస్సీ విద్యార్థులు లేటరల్ ఎంట్రీ ద్వారా బీటెక్, బీఫార్మసీ రెండో ఏడాదదిలో ప్రవేశానికి నిర్వహించిన TS ECET ఫలితాలను ఈరోజు విడుదల చేశారు. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి ఈ ఫలితాలను విడుదల చేశారు. ఈ సెట్ లో 95.86 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.

కామారెడ్డి-

కామారెడ్డి జిల్లాలో 2024 - 2025 విద్యా సంవత్సరానికి, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం క్రింద 1 వ తరగతిలో, 5 వ తరగతిలో ప్రవేశం కోసం అర్హులైన ఎస్సి బాల,బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా ఎస్సి కులాల అభివృద్ధి అధికారి రజిత తెలిపారు. ఆసక్తి గల వారు కలెక్టరేట్ లోని తమ కార్యాలయం నుంచి జూన్ 7 వరకు దరఖాస్తులు పొందవచ్చనితెలిపారు. జూన్ 11 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా స్థాయి ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిన విద్యార్థుల ఎంపిక జరుగుతుందని ఆమె తెలిపారు.

--పిటిసి, కామారెడ్డి

ఇంటర్ సప్లిమెంటరీ – రాజన్న సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ నెల 24 వ తేదీ నుంచి, జూన్ 1వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లూ చేసినట్టు, పరీక్షల అధికారి మోహన్ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ఉదయం 9 గంటలకు మొదలై మధ్యాహ్నం 12 గంటల దాకా, ఇంటర్ రెండో సంవత్సరం వారికి మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి సాయంత్రం ఐదున్నర గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొత్తం 14 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

-పిటిసి, సిరిసిల్ల

ప్రకాశం వర్ధంతి .

స్వాతంత్ర్య సమరయోధులు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 67వ వర్ధంతిని ఈరోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని రాష్ట్ర శాసన సభ వద్ద ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రకాశం పంతులు ఆశయాలు, ఆలోచనలు ఈ తరం వారికే కాక తదుపరి తరానికి కూడా స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచంద్రరావు, పలువురు ప్రముఖులు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

ప్రెస్ నోట్

జనగామలో గ్రూప్1 .

గ్రూప్ 1 ప్రిలిమినరీ  పరీక్షను జూన్ 9న , సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లూ చేసినట్టు జనగామ జిల్లా అధికారులు తెలిపారు. జిల్లాలో గ్రూప్ వన్ పరీక్షల కోసం 14 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 3 వేలా697 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్టు  జిల్లా కలెక్టర్  షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు  కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని కలెక్టర్ ఆదేశించారు

**1st INDIAN SPACE TOURIST:**

అంతరిక్షంలోకి ప్రయాణించిన తొలి అంతరిక్ష పర్యాటకుడిగా మన దేశానికి చెందిన అమెరికా పౌరుడు గోపి తోటకూర ఘనత సాధించారు. అమెజాన్ వ్యవస్థాపకుడు Jeff Bezos కి చెందిన blue origin సంస్థకి చెందిన ఎన్ఎస్ 25 మిషన్లో పారిశ్రామికవేత్త పైలట్ అయిన గోపి తోటకూర ప్రయాణించారు.

క్రీడలు ..భూపాలపల్లి

క్రీడల వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని భూపాలపల్లి జిల్లా యువజన  క్రీడల శాఖ అధికారి రఘు అన్నారు. ఈరోజు జయశంకర్

భూపాలపల్లి జిల్లాలో నిర్వహిస్తున్న తైక్వాండో సమ్మర్ కోచింగ్ క్యాంపును ఆయన పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా క్రీడాకారులకు పలు క్రీడాంశాలలో వేసవి శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరాలలో శిక్షణ పొంది రాష్ట్ర ,జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనాలని ఆయన క్రీడాకారులను కోరారు.

పి.టి.సి. భూపాలపల్లి

యాదాద్రి-న్రుసింహజయంతి:

తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఈ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో న్రుసింహ జయంతి ఉత్సవాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రధాన ఆలయాన్ని తోరణాలతో పుష్పమాలలతో దేదీప్యమాలంగా అలంకరించారు. ఉత్సవాలను దేవాలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, ఎండోమెంట్ అధికారి భాస్కర్ రావు ప్రారంభించారు. ఉత్సవాల సందర్భంగా ఈరోజు నుంచి రెండు రోజులపాటు ఆర్జిత సేవలు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

--స్ట్రింగర్, యాదాద్రి భువనగిరి

PM-APPEAL

నేటి ఓటింగ్లో పాల్గొనేవారు తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకుని కొత్త రికార్డు సృష్టించాలని సీనియర్ బిజెపి నాయకులు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మహిళలు యువ ఓటర్లు రాజ్యాంగపరంగా తమకు లభించిన ఓటు హక్కును

తప్పకుండా వినియోగించుకోవాలని సామాజిక మాధ్యమంలో కోరారు. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో 49 లోక్‌సభ స్థానాలకు ప్రస్తుతం ఐదో విడత పోలింగ్ జరుగుతున్నది.

ఎన్.ఎస్.డి.